ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : 13వ తేదీ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్సార్ పార్టీ అభ్యర్థులు శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించాలని వైఎస్ఆర్సిపి నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, కటికల వెంకటరత్నం అన్నారు. శనివారం గుడిపాటి పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ నిర్ణయించిన వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేఎంసి ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఓటు వేయాలని వారు కోరారు. ఎన్నికల జరుగుతున్నందున ప్రతి ఒక్కరు సహకరించి ఓట్లు వేయాలని కోరారు. సేవాదళ్ అధ్యక్షులు నల్ల బోతుల చెన్న కృష్ణయ్య, మాజీ సర్పంచ్ ముసలయ్య, తిరుపాలు, సైతం రాజశేఖర్‌రెడ్డి, గోన లక్ష్మయ్య, కటికల అశోక్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

పట్టభద్రుల అభ్యర్థి శ్రీకాంత్‌ని గెలిపించండి
- నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-దర్శి : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ స్థానిక సందువారిపాలెం నందు ప్రచారంలో పాల్గొన్న పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు నల్లపాటి రామచంద్ర ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కార్యదర్శి సంగా తిరుపతిరావు, తెలుగు మహిళా అధికార ప్రతినిధి శోభారాణి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మారెళ్ల వెంకటేశ్వర్లు, ఐ టిడిపి ఛాంపియన్ సందు రామయ్య, దారం సుబ్బారావు, పారా గాలెయ్య, దత్తు, నారపుశెట్టి మధు, బేల్ల శ్రీనివాసరావు, నక్కారంగా ఉన్నారు.

యువతకు ఉద్యోగాలు రావాలంటే శ్రీకాంత్‌ను గెలిపించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగు దేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి చట్ట సభలకు పంపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తూర్పు కంభంపాడు, సుంకరవారిపాలెం, మారెళ్ళ, పూరిమెట్ల, వేంపాడు, కెల్లంపల్లి, పసుపుగల్లు, శంకరాపురం, గ్రామాల్లో శనివారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పట్టభద్రులు ఓట్లు వేసేటప్పుడు ఆలోచించి ఓట్లు వేసి భవిష్యత్తు పునాదికి గీటురాయిగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకటరావు, మాజీ ఎంపీపీ కోడిగం మస్తాన్, మాజీ జడ్పిటిసిలు కొక్కెర నాగరాజు, వరగాని పౌలు, శంకరాపురం సర్పంచి కూరపాటి మహేశ్వరి నారాయణ స్వామి, మాజీ సర్పంచులు ఇందూరు పిచ్చిరెడ్డి, నిడమానూరు శ్రీనివాసరావు, చాగంటి రాంబాబు, మానం నాగేశ్వరరావు, మీనిగా రామ లక్ష్మయ్య, మేనగనందయ్య, గంగినేని శేషగిరిరావు, మేదరమెట్ల రమేష్, బుర్రి అంజయ్య, సుంకర త్రిపురారెడ్డి, ఓగులూరు నాగేశ్వరరావు, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లిస్తేనే తాగునీరు

- తాగునీటి ట్యాంకర్ల బిల్లులు చెల్లించటం లేదని ఆందోళన
- బిల్లులు వెంటనే ఇవ్వకపోతే నీరు సరఫరా చేయలేం
- జడ్పీ సమావేశంలో ప్రజాప్రతినిధుల ఆవేదన

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో తాగునీటి సరఫరా బిల్లులు చెల్లించడం లేదు. లక్షలు రూపాయలు పెట్టుబడి పెట్టి ప్రజలకు నీరు అందించాలంటే కష్టంగా మారింది. ఇలా అయితే వేసవిలో తాగునీటి కష్టాలు తప్పవు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించండి అంటూ జిల్లా సర్వసభ్య సమావేశంలో వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో నీటి సమస్యను ఎదుర్కోవాలంటే పెండింగ్ బిల్లులు ఇవ్వాల్సిందేనని సభ్యులు పేర్కొన్నారు. జిల్లాలోని తాగునీటి సమస్యపై సమావేశంలో ప్రజాప్రతినిధులు ఏకరవు పెట్టారు. శనివారం ఒంగోలులోని పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షత వహించారు. నీటి సరఫరాకు ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మ అధికారులను కోరారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల కలెక్టర్లు దినేష్ కుమార్, విజయ కృష్ణన్ ఇందులో పాల్గొన్నారు. వేసవి పూర్తిగా రాకుముందే తమ ప్రాంతాలలో తాగునీరు రాక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెలిగిండ్ల, కనిగిరి, కొమరోలు, త్రిపురాంతకం, కురిచెం జడ్పీ టీ.సి.లు, కనిగిరి, హెచ్.ఎం.పాడు ఎం.పి.పి.లు చెప్పారు. బిల్లులు చెల్లించడం లేదంటూ ద్వారా సరఫరా చేయడానికి కాంట్రాక్టర్లు కూడా ముందుకు రావడం లేదని వారు తెలిపారు. బోర్లు, ఇతర సాగునీటి పథకాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు.

ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ క్రాష్ కార్యక్రమం కింద నీటి వనరుల మరమ్మతు పనులు చేపట్టడానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. సాగర్, ఇతర కాల్వల ద్వారా వస్తున్న నీటితో త్రాగు అవసరాలకు ఉపయోగపడేలా చెరువులను నింపాలని ఆయన చెప్పారు. దీనిపై కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పందిస్తూ వేసవిలో తాగునీటికి ఇబ్బంది. లేకుండా ఎన్.ఎస్.పి., ఇతర కాలువల నీటితో రాబోయే పది రోజులపాటు చెరువులను నింపడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. మిరప, ఇతర పంటలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. నీటి ట్యాంకర్ల కాంట్రాక్టర్లకు త్వరగా బిల్లులు క్లియర్. అయ్యేలా చూస్తామన్నారు.

గుండ్లకమ్మ నుంచి వచ్చే పైపులైన్లకు గండి కొట్టి వ్యవసాయ అవసరాలకు రైతులు వాడుకోవడం వల్ల అద్దంకిలో కాలేజీకి నీళ్లు డం లేదని స్థానిక జడ్పీటి.సి చెప్పగా, పరిశీలించి చర్యలు తీసుకుంటామని బాపట్ల కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్ చెప్పారు. ఈ సమావేశంలో తన దృష్టికి తెచ్చిన అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆమె ప్రకటించారు. కాగా జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించేలా తీసుకుంటున్న చర్యలను ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ వివరించారు. 258 గ్రామాలలో తాగు నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని గుర్తించామన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 75 గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా వీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. క్రాష్ కార్యక్రమం క్రింద చేతి పంపుల మరమ్మతు పనులును చేపట్టామన్నారు. జలజీవన్ మిషన్ పథకంలో వచ్చే ఏడాదికి 1.60 లక్షల కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 85. వేల కనెక్షన్లు మంజూరు చేశామని తెలిపారు. వేసవిలో ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని ఏ.పి.ఎల్.ఎస్.సత్యనారాయణ తెలిపారు. శింగరాయకొండ ముండలంలోని పలు గ్రామాలలో ట్రాన్స్ ఫార్మర్ల సమస్య ఉందని పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మాదాసి వెంకయ్య చెప్పారు.

ప్రోటోకాల్ కచ్చితంగా పాటించాలి

జడ్పీటీసీలకు ఆయా మండలాల్లో తగిన గౌరవం లభించేలా అధికారులు తప్పనిసరిగా ప్రొటోకాల్ పాటించడానికి చర్యలు తీసుకుంటామని జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. సమావేశంలో పాల్గొన్న విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ తనకు ఇదే చివరి జడ్పీ సమావేశమని అన్నారు. ఈ నెలలో తన పదవీకాలం ముగుస్తుందన్నారు. రెండు సార్లు ఉపాధ్యాయ ఎం.ఎల్.సిగా, ఒకసారి ఎం.ఎల్.సి. 2007 నుంచి తాను కొనసాగుతున్నానని చెప్పారు. ఏదైనా గిరిజన పాఠశాలలో పనిచేయాలనేది తన కోరికగా ఆయన ప్రకటించారు. వేటపాలెం గ్రంధాలయాన్ని డిజిటలైజ్ చేయాలని సూచించారు. జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి మరింత దృష్టి పెట్టాలని అధికారులను ఆయన కోరాడు. కాగా బాల సుబ్రమణ్యాన్ని జడ్పీ చైర్మన్, జడ్పీటీసీలు, ఎంపీపీలు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ క్రమంలో జడ్పీ డిప్యూటీ ఈఓ హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కార్పొరేషన్ల డైరెక్ట వైద్యవై వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలంటూ జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు ఇతర నేతలు శనివారం మండల కేంద్రమైన తాళ్లూరులో ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలతో కలిసి ఏర్పడిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి బలపరిచిన అభ్యర్థి పేర్న్ టి శ్యాం ప్రసాద్‌రెడ్డిని 1వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పాంప్లెట్లు పంచి ప్రచారం నిర్వహించారు. మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, సర్పంచులు సిహెచ్ సుబ్బారావు, ఎస్కే కాలే షావలి, ప్రకాశం జిల్లా వైసిపి మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ లతీఫ్, యువ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ వార్డ్ సభ్యులు ఫత్తు, ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌ల పరిశీలన

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూతుల ఏర్పాట్లను ఎన్నికల జోనల్ అధికారి వెంకటసుబ్బయ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ బూతులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అందులో 31వ పోలింగ్ బూతు ఉపాధ్యాయుల కొరకు, పట్టభద్రుల కొరకు 55, 55 ఏ, రెండు పోలింగ్ బూతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 39 మంది ఉపాధ్యాయుల ఓట్లు, పట్టభద్రుల ఓట్లు1266 ఉన్నట్లు ఆయన తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే లా భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, ఎస్సై ఎల్ సంపత్ కుమార్, గర్నపూడి దేవకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో ఈ నెల 13న ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా వాటిలో వచ్చిన ఓటర్లకు మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవని తహశీల్దార్ కిరణ్ పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా వుండేలా చూడాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అన్ని మౌలిక సదుపాయాలు వుండేలా చూడాలని విద్య శాక అధికారులకు తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చటపరమైన చర్యలు తీసు కుంటామని అన్నారు. ఆయన వెంట సీఐ రాంబాబు, యస్ఐ సైదులు, యంఈఓ మల్లికార్జున, ప్రధానో పాధ్యాయుడు రాజశేఖరెడ్డి, వీఆర్ఓ శివలింగయ్య వున్నారు.

విద్యార్థినీలకు మూడవ రోజు వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు శనివారం మూడోవ రోజు వైద్య శిబిరం నిర్వహించారు. చింతల డాక్టర్లు, ఎయాగ్నిక్, డాక్టర్ సాయి ప్రశాంతి, వైద్య సిబ్బంది మూడు రోజులపాటు విద్యార్థులకు ఐటీడీఏ ఫీ ఎంహెచ్వో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫ్లూయిడ్స్ ఎక్కించడం జరుగుతుంది. అలాగే ఎప్పటికప్పుడు విద్యార్థులకు సెలైన్ బాటిల్ ఎక్కించి, ఎప్పటికప్పుడు వైద్యం అందజేస్తున్నారు. విద్యార్థులకు వైద్య సదుపాయం అందించి, వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భరత్ భూషణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లక్కవరం శివాలయంలో వైవీ భద్రారెడ్డి పూజలు

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లా సీనియర్ వైసీపీ నాయకులు వైవి భద్రారెడ్డి శనివారం లక్కవరం గ్రామంలో పర్యటించారు. ఆయన గ్రామంలోని శివాలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల వైసీపీ నాయకులు కార్యకర్తలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొద్ది కూరపాడు ఉప సర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు భద్రారెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, మల్కాపురం సర్పంచ్ కాలేషావలి, గ్రామ వైసిపి నాయకులు సుబ్బారెడ్డి, శివశంకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

ఇళ్ల సమస్యపై కలెక్టర్‌కు వినతి

కురిచేడు కాలనీ వాసుల విషయాన్ని కలెక్టరుకు విన్నవిస్తున్న సైదా

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు ఎన్ఎస్‌పి కాలనీలో నివాసముంటున్న గ్రామస్తులకు గృహాలు ఖాళీ చేయాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ విషయంపై గత ఆదివారం దర్శిలో ఉన్న ఎన్ఎస్పి కార్యాలయంలో కాలనీ వాసులు సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. దిక్కు తోచని స్థితిలో ఉన్న కాలనీవాసులు లబోదిబో మంటున్నారు. వివరాల ప్రకారం గతంలో 40 సంవత్సరాల క్రితం కురిచేడులో సాగర కాలువ పనులు జరుగుతున్న సమయంలో సిబ్బంది ఉండుటకు గృహాలు మట్టితో కట్టి సిమెంటుతో ప్లాస్టింగ్ చేయడం జరిగింది. కొంతకాలానికి పనులు పూర్తయిన తర్వాత సిబ్బంది అందరినీ బదిలీ చేయగా గృహాలు ఖాళీగా ఉన్నాయి. ఆ సమయంలో కురిచేడు గ్రామానికి చెందిన కొందరు మరియు ఇతర గ్రామాల నుండి వచ్చిన వారు గృహాలలో చేరి నివాసముంటున్నారు. తర్వాత అధికారులు గృహాలను బట్టి అద్దెలు వసూలు చేశారు. ప్రస్తుతం గృహాలకు అద్దెలు చెల్లించడం లేదు గృహాలకు కాలపరిమితి చెందినందున వర్షాకాలంలో మట్టితో కట్టిన గృహాలు కూలిపోతాయని అధికారులు ఎలాగైనా నివాసస్తులను ఖాళీ చేయించే పనిలో ఉన్నారు. స్థానిక రాష్ట్ర మత్స్యకారుల సలహా సంఘం అధ్యక్షులు, వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే ముఖ్య అనుసరుడైన షేక్ సైదాకు విషయం శుక్రవారం రాత్రి కాలనీవాసులు తెలపగా ఆ సమయంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కు చరవాణి ద్వారా సైదా కాలనీవాసుల విషయాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే కలెక్టర్‌తో మాట్లాడతానని తెలిపారు. శనివారం కాలనీవాసులతో సైదా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను కలిసి విషయం విన్నవించి వినతపత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని సైదా తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు సైదాకు కృతజ్ఞతలు తెలిపారు.

ముద్దపాడు ఫీల్డ్ అసిస్టెంట్ విధులు నుంచి తొలగింపు
జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ నుంచి ఉత్తర్వులు జారీ

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలంలోని ముద్దపాడు ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ముద్దా అన్వర్‌ను విధుల నుంచి తొలగించినట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కే సీనారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫోన్ కాల్స్‌కు అందుబాటులో లేకపోవడం ఫోన్ చేసిన ఎత్తక పోవడం ప్రతి బుధవారం సమీక్ష సమావేశానికి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా హాజరు కాకపోవడం జిజిఐ పారామీటర్స్ రికార్డులు తయారు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించడం ఉపాధి కూలీలకు మేట్స్‌కు, ఆఫీస్ సిబ్బందికి అందుబాటులో లేకపోవడం 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ముద్దపాడు గ్రామపంచాయతీ ఉపాధి కూలీలకు సక్రమంగా పనులు కల్పించలేకపోవటం తదితర అంశాలలో తీవ్ర నిర్లక్ష్యం వహించడం వలన విధుల నుంచి తొలగించినట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ సీనా రెడ్డి నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా నాగయ్య

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సమాఖ్య (యానాది సంఘం) జిల్లా అధ్యక్షునిగా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరుకు చెందిన నంబూరి నాగయ్య ఎన్నికయ్యారు. ఈనెల 3న బాపట్ల జిల్లా వేటపాలెం పాలేటి నగర్‌లో రాష్ట్రస్థాయి యానాది సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా గిరిజన సమాఖ్య యానాది సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల ఏడుకొండలు, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మేడికొండ వెంకటరమణ పాల్గొన్నారు. సమావేశంలో ఉమ్మడి ప్రకాశం బాపట్ల జిల్లాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు అందులో భాగంగా ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా నంబూరి నాగయ్య, బాపట్ల జిల్లా అధ్యక్షులుగా చేవూరు శంకర్‌లను ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల ఏడుకొండలు వారికి నియామక పత్రాలను అందజేశారు.

డీఎస్పీలతో ఎస్పీ సమీక్ష

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ పోలింగ్ జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి, 41 సిఆర్‌పిసి అమలు మహిళా పోలీసులు విధివిధానాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు శనివారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని డిఎస్పీలతో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలో గంజాయి అమ్మకం, రవాణా, నిలువలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించాని, గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని, కళాశాలు మరియు హాస్టల్‌లలో విద్యార్థులకు గంజాయి, హెరాయిన్, కొకైన్ తదితర మాదకద్రవ్యాల వినియోగం వలన ఆరోగ్యానికి కలిగే నష్టాలను గురించి, మత్తుకు బానిసవ్వడం వలన భవిష్యత్తులో ఏ విధంగా జీవితాలు పాడవుతాయో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించాలని, కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీని, ఫ్లెక్సీ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, గంజాయి వంటి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల పట్ల విద్యార్థులకు అవగాహన వచ్చేలా క్విజ్ పోటీలు కూడా నిర్వహించాలని సూచించారు. జి మహిళా పోలీసులు నిర్వర్తిస్తున్న వివిధ విధులు, పనితీరు మరియు వారికి కేటాయించిన కొత్త టాస్క్‌లపై ఆరా తీసి, సమర్థవంతంగా విధులు నిర్వహించే చూడాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వర రావు, బి.మరియాదాసు, సబ్ డివిజన్ డిఎస్పీలు యు.నాగరాజు, నారాయణ స్వామిరెడ్డి, కిషోర్ కుమార్, దిశ డిఎస్పీ పల్లపు రాజు, డిటిసి డిఎస్పీ రామకృష్ణ, ఎఆర్ డిఎస్పీ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

నేడు 'పది' విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆదివారం కనిగిరి కేటీఆర్ టెక్నో స్కూల్‌లో శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఫౌండేషన్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పోటీ తత్వం అలవర్చుకొని ఉన్నత విద్యకు మార్గదర్శకత్వంగా ఉండాలని ఉద్దేశంతో ప్రతి ఏడాది టాలెంట్ టెస్టులు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో మొదటి స్థానం నుంచి 5వ స్థానం వరకు వరుసగా రూ.15000, రూ.12000, రూ.10 000, రూ.7000, రూ.5000 చొప్పున నగదు బహుమతి అందించడం జరుగుతుందన్నారు. కావున కనిగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యార్థి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.

విద్యార్థినీలను పరామర్శించిన ఆదిమూలపు విశాల్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తనయుడు, ఎస్‌జిఐటి విద్యాసంస్థల చైర్మన్ ఆదిమూలపు విశాల్ బాబు శనివారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా దోర్నాల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి అంబటి రామిరెడ్డి మరియు వైసిపి, నాయకులతో కలిసి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించి వాంతులు విరోచనాలతో అస్వస్థతకు గురైన విద్యార్థినీలను పరామర్శించి పండ్లు పాలు పంపిణీ చేశారు. విద్యార్థినిలను పలకరించి ధైర్యపరుస్తూ వారి యోగక్షేమాలు ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులకు విద్యార్థుల విషయంపై అడిగి తెలుసుకున్నారు. అవసరమైన విద్యార్థిని లకు ఇంకా మెరుగైన వైద్యసేవలు అందించి వారి ఆరోగ్య సంరక్షణపట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు ప్రిన్సిపల్ సామ్యూల్ జోబ్‌లకు సూచించారు. మంత్రి తనయుడు ఆదిమూలపు విశాల్ బాబుతో పాటు పెద్దదోర్నాల మండల వైకాపా కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి అమిరెడ్డి రామిరెడ్డి, ఎంపీపీ గుమ్మా పద్మజభర్త ఎల్లేష్, జడ్పిటిసిసభ్యురాలు లతాబాయ్ భర్తచంద్రకాంత్ నాయక్ ,పెద్దదోర్నాల గ్రామసర్పంచ్ చిత్తూరి హారిక, ఉపసర్పంచ్ దూదేకులరసూల్, ఉపాధ్యక్షుడు డి.నాగయ్య, వైకాపా నాయకులు బొగ్గరపు రమేష్, రావి క్రింది రామారావు, చింతల వైద్యాధి కారులు డాక్టర్ ఎం డాక్టర్ సాయి ప్రశాంతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యసేవలపై తహసీల్దార్ ఆరా

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు అస్వస్థకు గురై మార్కాపురం వైద్యశాలలో ఇద్దరు విద్యార్థులకు వైద్య సేవలు అంద జేస్తున్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ వేణుగోపాలరావు మార్కాపురం ఏరియా వైద్యశాలకు వెళ్లి, విద్యార్థులను పరామర్శించి, వారి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి
ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-గిద్దలూరు : నియోజకవర్గ పట్టభద్రులారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. శనివారం గిద్దలూరు కాశినాయన నగర్లోని ఎమ్మెల్యే నివాసంలో నగర పంచాయతీ నాయకులు, గిద్దలూరు మండలంలోని నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ వైసీపీ బలపరచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి గారిని, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రాడ్యుయేట్ ఓటర్లలో చైతన్యం కలిగించి వైసిపి అభ్యర్థులకు ఓటు వేసేందుకు ప్రోత్సహించాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జీ వారి కోర్టులో

ఈపీ 23/2019 జీడబ్ల్యుఓపీ 1/2017
షేక్ మస్తాన్ బాషా
- డిక్రీహోల్డర్ (డిహెచ్ఆర్)
వర్సెస్
షేక్ హసీనా - జేడీఆర్

జేడీఆర్‌కి నోటీసు

షేక్ హసీనా, భర్త షబ్బీర్, వయస్సు 31 సం॥లు ముస్లిం, (House wife), D/o. **షేక్ మాబు షరీఫ్ (టిడిపి వాలంటీర్)**, R/o. దేవరాజుగట్టు గ్రామం, పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు ఇ.పి.లోని డిక్రీహోల్డర్ **ది.18-4-2019వ** తేదీన శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మైనర్ చిల్డ్రన్ అయిన షేక్ ఉమక్ ఫరూక్ మరియు షేక్ మొహమ్మద్‌లను డిక్రీహోల్డర్ కస్టడీకి ఇప్పించమని పై నెంబరు ఈపీని దాఖలు చేసినందున ఇందు విషయమై నీకు ఎన్ని పర్యాయములు నోటీసును పంపిననూ నీకు తెలిసి ఉండి కూడా కోర్టు నోటీసులు తిప్పి వెనకకు పంపుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నీకు తెలుపడమైనది. కావున ఈ విషయమై నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల నీవు **ది.6-4-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా : 6-4-2023

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వి.శ్రీనివాసరావు, B.A.L., B.L.,
అడ్వకేట్, మార్కాపురం

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవు

- ఎస్ఐ సంపత్ కుమార్

విశాలాంధ్ర-ముండ్లమూరు : వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి అద్దంకి దర్శి ప్రధాన రహదారిలో స్థానిక బస్టాండ్ సెంటర్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనం నడుపుతున్న యువకుడిని అదుపులోకి తీసుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేశారు. శనివారం ఆ యువకుడిని దర్శి కోర్టుకు హాజరుపరచగా 5 రోజుల రిమాండ్‌తో పాటు 5 వేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ తెలిపారు.

విజ్ఞాన యాత్రలో నారాయణ విద్యార్థులు

విశాలాంధ్ర-చీమకుర్తి : స్థానిక నారాయణ విద్యాసంస్థల నందు 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు విజ్ఞాన యాత్రను స్కూల్ యాజమాన్యం నిర్వహించడం జరిగింది. మండలంలోని పరిసర ప్రాంతాలలో సాగు చేస్తున్న వివిధ రకాల పంటల అయిన మిరప చెరుకు పంటలను ఎలా పండిస్తారో రైతుల ద్వారా అవగాహన కల్పించారు. వరి పంటను మరియు డ్రాగన్ ఫ్రూట్స్, బత్తాయి తోటలు పాడి పరిశ్రమలు మొదలైనవి సందర్శించారు. పొలంలో వరి కోత మిషన్ల ద్వారా పని చేస్తున్న విధానాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే స్థానికంగాఉన్న గ్రానైట్ ఫ్యాక్టరీలలో ఆధునిక యంత్రాలతో గ్రానైట్ రాళ్ళను కట్ చేయడం పాలిష్ పట్టడం వంటి వాటి పై విద్యార్థుల కు చూపించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వై రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న తెలివితేటలతో పాటు ఇలాంటి విజ్ఞాన యాత్రల ద్వారా మానసికంగా నూతన ఉత్సాహం నింపుతుందని ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు జ్ఞానాన్ని పెంపొందించుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ మండపం ప్రారంభం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని ఇసుక వాగు సెంటర్ నందు గల శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం నందు నూతనంగా నిర్మించిన మండపాన్ని శనివారం వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఏఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణంతో పాటు మండపానికి ఆర్థికంగా తోడ్పాటు ఇచ్చిన మారం వెంకారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిడం సంతోషం అని అన్నారు. అనంతరం ఆలయ మండపంలో మారం వెంకారెడ్డిని శాలువ కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వైయస్సార్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

బొల్లా మాల్యాద్రి చౌదరి అకాలమరణం బాధాకరం

- కదిరి పార్థసారథి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పామూరు మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు బొల్లా మాల్యాద్రి చౌదరి అకాల మరణం బాధాకరమని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు. మాల్యాద్రి చౌదరి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి పార్థసారథి శనివారం మాల్యాద్రి చౌదరి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాల్యాద్రి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

కిడ్నీ బాధితుడు లోకేష్‌కు ఆర్థికసాయం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : కిడ్నీ సమస్యతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా చింతపల్లి లోకేష్ కుటుంబానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాచగోర్ల వెంకట సుశీల పిచ్చయ్య ఆర్థిక సాయం అందించారు. మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి లోకేష్‌కు నెల నెల మందులకు అయ్యే 12 వేల రూపాయలు అందించారు. జీవిత కాలం అతనికి అయ్యే మందుల కర్చు తప్పక అందిస్తా అంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో యువజన సంఘం అధ్యక్షుడు కోటీ, సంఘం తాండ వెంకటేశ్వర నాయక్, బీసీ సెల్ నాయకులు అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి

న్యాయమూర్తి టి.రాజా వెంకటాద్రి

విశాలాంధ్ర-మార్కాపురం : రాజ్యాంగ బద్ధ చట్టాలపై అవగాహన కల్పించేందుకు, కార్మికులకు,పేద ప్రజలకు న్యాయపరమైన అంశాలపై ఉచితంగా సేవలు అందించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజ వెంకటాద్రి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్వీకెపి డిగ్రీ కళాశాలలో ఆటో డ్రైవర్లకు, కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజా వెంకటాద్రి మాట్లాడుతూ రూ.3 లక్షల లోపు ఆదాయం, తెల్ల రేషన్ కార్డు వున్న వారికి, అగ్నిప్రమాద బాధితులకు, మానసిక వికలాంగులకు ప్రభుత్వం నుండి ఉచితంగా

- డ్రైవింగ్‌లో మద్యం సేవించి, మొబైల్ మాట్లాడవద్దు
- విలువైన ప్రాణాలు మీ చేతుల్లో ఉన్నాయన్న విషయం గుర్తుంచుకోవాలి
- సత్ప్రవర్తన, నైతిక విలువలతో జీవించాలి

న్యాయ సేవలు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ వర్గాలకు న్యాయస్థానల్లో కేసులకు సంబంధించి న్యాయవాదులకు ఫీజు కట్టలేని స్థితిలో వున్న వారికి న్యాయస్థానమే చెల్లిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సత్ప్రవర్తన, నైతిక విలువలతో జీవనం గడపాలని అప్పుడే స్వేచ్ఛ, సంతోషాలతో ఉండవచ్చని అన్నారు. ఆటో నడుపుకుంటు డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని గుర్తించిన న్యాయమూర్తి రాజా వెంకటాద్రి అర్హులకు లైసెన్స్‌లు తక్షణమే ఇవ్వాలని మోటార్ వాహనాల అధికారిని ఆదేశించగా, రెండు రోజుల్లో మంజూరు చేస్తామని ఆయన అన్నారు. ఎంవిఐ మాధవరావు, పట్టణ ఎస్ఐ ఏ.శశి కుమార్‌లు మాట్లాడుతూ మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ ఎట్టిపరిస్థితుల్లోనూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంది నారాయణరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు అందే నాసరయ్య, ఎస్ కె.కాశిం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

బహుళ అంతస్తుల పైప్లైన్ పూర్తిగా తొలగించాలి

నగర కమిషనర్ మహేశ్వరరావుకు దళిత సంఘాల ప్రతినిధుల వినతి

విశాలాంధ్ర-దర్శి : స్థానిక దరిశినగర పంచాయతీ పంచాయతీల పరిధిలో ఉన్న బహుళ అంతస్తుల మురికి నీరు పైపులైను పూర్తిగా తొలగించాలని కోరుతూ రాష్ట్ర దళిత సేన నవ్యాంధ్ర మాదిగ చర్మకారుల పోరాట సమితి, ఏపీ మాల మహానాడు దర్శి నగర్ కమిషనర్ మహేశ్వరరావుకు వినతిపత్రం ఇవ్వటం జరిగింది. వారు మాట్లాడుతూ దర్శి నగర పంచాయతీ పరిధిలో ఉన్న పొదిలి రోడ్ డిఎస్పీ ఆఫీస్ ఎదురుగా ఉన్న బహుళ అంతస్తుల ఎలాంటి ప్రభుత్వాలు అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మించటమేకాకుండా అంతస్థుల నుండి వచ్చే మురికి నీరును ఏకంగా ఎన్ఎస్పి కాలవల్లో కలిపి తన ఇష్టానుసారీతిగా వ్యవహరిస్తున్న బహుళ అంతస్తుల యాజమాన్యపై చర్యలు తీసుకొని రాత్రికి రాత్రి గుట్టు చప్పుడు కాకుండా ఏకంగా ఎన్ఎస్పి కాలవలో కలపటం అధి కారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని వారన్నారు. పైపులను వేసి ఐదు రోజులు కావస్తున్నా అటు ఎన్ఎస్పి అధికారులు కాని వ్వండి, ఇటు నగరపాలక పంచాయతి అధికారులు కాని వ్వండి అటువైపు కన్నెత్తి చూడకపోవటం అనేక అనుమానాలకు భావిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బహుళ అంతస్తుల భవనముల మురికి నీరు తొలగించకపోతే సోమవారం ఆందోళన చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్, నవ్యాంధ్ర మాదిగ దప్పు చర్మకారుల పోరాట సమితి రాష్ట్రవ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట గోవింద్ ప్రసాద్ మాదిగ, ఏపీ మాల మహానాడు దర్శి మండల అధ్యక్షులు ఉలస రవి, రాక్షపూడి లాభాను తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బొల్లా మాల్యాద్రి మృతి

అశ్రు నయనాలతో అంతిమయాత్ర

విశాలాంధ్ర-పామూరు : మండల టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి మహాలక్ష్మి మిల్క్ డైరీ అధినేత బొల్లా మాల్యాద్రి చౌదరి చౌదరి (61) శుక్రవారం రాత్రి వరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తమ నివాస గృహంలో నిద్రించారు. శనివారం వేకుజామున అకస్మాత్తుగా గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయనకు భార్య, కుమారుడు కలరు. మండలంలోని లక్ష్మీ నరసాపురం పంచాయతీ పుట్టమనాయుడు పల్లి గ్రామానికి చెందిన మాల్యాద్రి చౌదరి భార్య మహాలక్ష్మి పేరుతో నెల్లూరు, ప్రకాశం జిల్లాలో నాలుగు మిల్క్ డైరీలను ఏర్పాటు చేసి దాదాపు 200 మందికి జీవనోపాధి కల్పిస్తూ వ్యాపార రీత్యా పామూరు పట్టణంలో స్థిరపడ్డారు. గత 30 సంవత్సరముల నుండి రాజకీయాలలో మండల స్థాయి నాయకుడిగా కాంగ్రెస్, వైసీపీ, తెలుగుదేశం పార్టీలకు సేవలందించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక ముగా వ్యవహరిస్తూ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నారు. ఏ పార్టీలో ఉన్న ముక్కుసూటిగా మాట్లాడడం మాల్యాద్రి చౌదరి నైజం. తమను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న మాల్యాద్రి చౌదరి మృతి తీరని లోటని కార్యకర్తలు కన్నీటి పర్యాంతమయ్యారు. మాల్యాద్రి చౌదరి మృతి వార్త తెలుసుకున్న కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దిగ్భ్రాంతి చెందారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అశ్రు నయనాలతో బిఎంసి అంతిమయాత్ర సాగింది. మహాలక్ష్మి మిల్క్ డైరీ నుండి మల్యాద్రి చౌదరి అంతిమయాత్ర బైపాస్ మీదుగా నెల్లూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం వద్ద ప్రజల దర్శనార్థం పార్థివదేహాన్ని ఉంచారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు కందుకూరు రోడ్డులోని హిందూ స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, కొండేపి శాసనసభ్యులు డోలాబాల వీరాంజనేయ స్వామి, ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కుమ్మిలక్ష్మి నాయుడు, పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్, కందుకూరు టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, వివేక విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరు వెంకటేశ్వర్లు, పువ్వాడి రామకృష్ణ, పామూరు మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జెడ్పిటిసి కస్తూరిరెడ్డి, మాజీ జెడ్పిటిసి వైఎం ప్రసాద్‌రెడ్డి, బేరి పుల్లారెడ్డి, తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, బిఎంసి ప్రార్థివాదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.

పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని చీతిరాల కల్యాణ మండపంలో జరిగిన డాక్టర్ మునులపాటి విజయ భాస్కర్, డాక్టర్ పల్లవిల కుమార్తె జస్విక విహాసిని మొదటి పుట్టినరోజు వేడుకల్లో గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. చిన్నారి విహాసిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే అన్నాతో పాటు, వైసీపీ నాయకులు పాల్గోన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కలిగించారు.

నేడు పీడీఎఫ్ అభ్యర్థుల మద్దతు సభ

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పీవీఆర్ చౌదరి

విశాలాంధ్ర-ఒంగోలు : ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు తెలియజేస్తూ ఆదివారం సాయంత్రం మల్లయ్య లింగం భవనంలో సభా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి ప్రకటనలో పేర్కొన్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు వెంకటేశ్వరరెడ్డి, బాబురెడ్డి హాజరయ్యే కార్యక్రమానికి జిల్లాలోని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు విరివి గా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బీఎంసీ పార్థివదేహానికి నివాళులర్పించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి శనివారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఏఎంసి దారపనేని చంద్రశేఖర్ మాల్యాద్రి చౌదరి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

బాలినేనిని కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నెల్లూరు చిత్తూరు కడప రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డిని శనివారం ఒంగోలు పట్టణంలోని తన నివాసం వద్ద రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, మరియు వెలిగండ్ల మండల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి,కనిగిరి మండల జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి,హెచ్ఎం పాడు మండల జడ్పీటీసీ దద్దాల నారాయణ యాదవ్, సిఎస్పురం జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పీసీపల్లి జడ్పీటీసీ లక్ష్మీకాంతమ్మ, ఓకే రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, చలువాది నారాయణ, మోరబోయిన మహేంద్ర, షబ్బీర్‌లు మర్యాదపూర్వకంగా కలసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. బాలినేని వారితో మాట్లాడుతూ వైకాపా బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ అందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎటువంటి లోటుపాట్లు జరగకుండా ఐక్యమత్యంగా ఉండి పనిచేయాలని మండల నాయకులకు బాలినేని తెలిపినట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తుది జాబితాలో ఓట్ల గల్లంతు

విశాలాంధ్ర-కంభం : అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ టీడీపీ పార్టీకి చెందిన కొన్ని ఓట్లు గల్లంతయినట్టు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వచ్చినటువంటి జాబితాలో కంభం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు పేరు డిలీట్ చేయడం జరిగింది. ఎమ్మార్వోతో కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. జాబితాలో అధికారులు సరైన క్రమంగా చేయలేదని కొందరికి రెండు పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు రావడం వల్ల ఒకటి తీసేయాల్సి ఉండగా రెండు డిలీట్ చేశారని మరికొందరికి అప్లై చేసినట్టు మెసేజ్‌లో వచ్చాయి తప్ప తుది ఓటర్ జాబితాలో ఓట్లు రాలేదని ఈ విధంగా హస్తవ్యస్తంగా జాబితాను తయారు చేయడం వల్ల చాలామంది అర్హులు ఓటు హక్కును కోల్పోయారని అన్నారు. ఆ దానిపై ఎలక్షన్ కమిషన్‌ను ఫిర్యాదు చేస్తానని అలాగే కోర్టుకు కూడా వెళ్తానని సంబంధిత అధికారి సరైన కారణం తెలియపరచాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతర్ షైక్ హుస్సేన్ (దాదా) పాల్వాది మురళి పాల్గొన్నారు.

బీఎంసీ మృతి టీడీపీకి తీరనిలోటు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పామూరు మండల మాజీ జడ్పీటీసీ టీడీపీ నాయకులు బొల్లా మాల్యాద్రి చౌదరి అకాల మరణం టీడీపీకి తీరని లోటని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) అన్నారు. బొల్లా మాల్యాద్రి చౌదరి అకాల మరణం తమని తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. మాల్యాద్రి చౌదరి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన పార్టీ నాయకులతో కలిసి శనివారం మాల్యాద్రి చౌదరి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాల్యాద్రి చౌదరి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో సీఎస్‌పురం సర్పంచి శ్రీరాం పద్మావతి, టీడీపీ నాయకులు ఎన్‌సి మాలకొండయ్య, షేక్ అబ్దుల్లా, బత్తుల వెంకటాద్రి, బండారు వెంకటేశ్వర్లు, నాగరాజు, ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్‌బాషా, కనిగిరి టీడీపీ మహిళా నాయకురాలు జె లక్ష్మీదేవి తదితరులు ఉన్నారు.

గ్రహణ మొర్రి నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర-దర్శి : గ్రహణ శూల గ్రహణ మొర్రి సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ నెల 7న సమగ్ర శిక్ష సమావేశం మందిరం ఒంగోలులో ఉచిత నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కే రఘురామయ్య తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ నిర్ధారణ పరీక్షలు ప్రారంభవుతాయన్నారు. హైదరాబాదు బసవతారకం స్మైల్ ట్రైనింగ్ సెంటర్ సౌజన్యంతో ప్రకాశం జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సహిత విద్యా విభాగము ఈ పరీక్షలు నిర్వహిస్తారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు రిసోర్స్ ఉపాధ్యాయులు ఈ సమస్యలతో బాధపడుతున్న విద్యార్థుల తల్లి టదండ్రులకు తెలియజేసి అర్హులైన వారంతా శిబిరము నకు పాల్గొనేలా చేయవలెను అన్నారు. ఈ శిబిరమునకు హాజరయ్యే వారు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు ఆధార్ కార్డు రేషన్ కార్డు వంటి ధ్రువపత్రాలు జిరాక్స్‌తో హాజరు కావలెను మరిన్ని వివరాల కొరకు రిసోర్స్ ఉపాధ్యా యులు జి.సుబ్రహ్మణ్యం ఎం.శ్రీనివాసులు సెల్ నెంబర్ 9492123223 సంప్రదించాలన్నారు.

మైలగాని సుబ్బయ్యకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-కొమరోలు : సర్వీరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మైలగాని వెంకట సుబ్బయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉండగా శనివారం చింతల పల్లి మాజీ సర్పంచ్ సారె జనార్దన్ నాయుడు, ఆయన ఫ్రెండ్స్ బండి తిరుమలనాథ్, బిజెపి నాయకులు పి.బ్రహ్మానందరెడ్డి, చంద్ర మోహన్, సుధాకర్, మస్తాన్, మోహన్‌రెడ్డిలు కలిసి 15000 రూపాయలు మైలగాని సుబ్బయ్యకు ఆర్థిక సహాయం చేశారు.

నేటి నుంచి మందలపాయ తిరుమలనాథ తిరుణాల మహోత్సవం

విశాలాంధ్ర-కొమరోలు : ప్రాచీన దేవాలయ జీర్ణోద్ధారకులు పెరుమల శీలమ్మ, కాశిరెడ్డి నాయనల దివ్య ప్రేరణతో ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అల్లినగరం గ్రామ పంచాయతీలోని తిమ్మారెడ్డిపల్లె గ్రామ కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథ స్వామి వారి తిరుణాల మహోత్సవములు ప్లవ నామ సంవత్సర పాల్గుణ శుద్ధ త్రయోదశి అనగా 05వ తేదీ ఆదివారం నుండి 07వ తేదీ మంగళవారం వరకు జరుగును. కావున భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవములను జయప్రదం చేసి ఆ భగవంతుని ఆశీస్సులను పొంది ధన్యులు కావాలని ఆలయ ధర్మకర్త ఆకుల కొండయ్య, ధవనగిరి ఒక ప్రకటనలో తెలిపారు. మూడురోజులు అన్నదాన కార్యక్రమం జరుగునని ఆదివారం 05 గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బండలాగుడు పందెం, 6వ తేది సోమవారం గిద్దలూరు శాసన సభ్యులు అన్నా వెంకటబాబు ఆధ్వర్యంలో 6 పళ్ళ సైజు రాష్ట్ర స్థాయి బండ పందెం పోటీలు నిర్వహించబడును. 7వ తేది మంగళవారం గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బండ పందెం పోటీలు (సీనియర్ విభాగంలో) నిర్వహించబడును వివరాలు కొరకు సెల్ 9948912283, 9550371623 సంప్రదించాలన్నారు.

పీడీఎఫ్ అభ్యర్థులు మీగడ, బాబు రెడ్డిని గెలిపించాలి

విశాలాంధ్ర-కనిగిరి : తూర్పు రాయలసీమ ప్రకాశం నెల్లూరు చిత్తూరు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులైన మీగడ వెంకటేశ్వర్లు (పట్టబద్రుల నియోజకవర్గం), పోకిరెడ్డి బాబు రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం) గెలిపించాలని ఎస్టియు, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్లో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ యాసిన్ అధ్యక్షతన ఎస్ టి యు, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ,ప్రజాసంఘాల కనిగిరి నియోజకవర్గ సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ చట్టసభల్లో పిడిఎఫ్ అభ్యర్థులే ప్రజా సమస్యల మీద మాట్లాడి ప్రజా పోరాటాలు చేస్తారన్నారు. ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయ, ఒప్పంద, కాంట్రాక్టు,నిరుద్యోగుల సమస్యలు కోకోలుగా ఉన్నాయని వాటిని ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. కావున పిడిఎఫ్ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టభద్రుల ఉపాధ్యాయుల నిరుద్యోగుల సమస్యలను పరిష్కారం కోసం అహర్నిశలు పోరాడుతానన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి, ముక్కు తిరుపతిరెడ్డి, ఎస్ యు నాయకులు జి మల్లికార్జున, దొడ్డ తిరుపతిరెడ్డి, తుమ్మ వెంకటేశ్వర్ రెడ్డి ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, వ్యవసాయ సంఘం నాయకులు జిపి రామారావు, ఏఐవైఎఫ్ నాయకులు పవన్ కళ్యాణ్, ఇఫ్రాజ్, ప్రసాద్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, వెంకటేశ్వర్లు, మీరావలితదితరులు పాల్గొన్నారు.

అమూల్ పాల కేంద్ర ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో పెండింగ్లో ఉన్న అమూల్ పాల కేంద్రాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో కే.కుసుమ కుమారి తెలిపారు. మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో శనివారం అధికారులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో అమూల్ పాల కేంద్ర నిర్వహణకు అనువైన గదిని పరిశీలించి అక్కడే పాలు పట్టేందుకు నిర్ణయించారు. వైయస్సార్ క్రాంతి పదం అధికారులు, పశు వైద్య శాఖ అధికారులు, పాల కేంద్రాన్ని నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ముందుగా గ్రామంలో ఎంతమంది ఉన్నారు. ఎన్ని గేదలు ఉన్నాయి, గ్రామంలో ప్రైవేటు పాల కేంద్రాలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ బి రామాంజనేయులు, ఉల్లగల్లు పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బలబద్ర యాకోబు మృతి బాధాకరం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని స్థానిక గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలబద్ర యాకోబ్ మాదిగ గురువారం గుండెపోటుతో హఠాత్తుగా మరణించడం జరిగినది శనివారం 12 గంటలకు ఆయన అంత్యక్రియ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు వర్ల దేవదాసు మాదిగ మండల అధ్యక్షులు జేపీ రాజు మాదిగ అంత్యక్రియ కార్యక్రమానికి హాజరై ఘనంగా ఆ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఒక మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి నిబంధన తోటి జాతి పట్ల ఎమ్మార్పీఎస్‌కు తన వంతుగా కృషి చేసిన వ్యక్తి బలబద్ర యాకోబు మాదిగని వాళ్ళ పిల్లల బలబద్ర ఎలీషా మాదిగ బలబద్ర శ్రీనివాస్ మాదిగ బలబద్ర రవికుమార్ మాదిగ బలబద్ర రమేష్ మాదిగ వాళ్ళ కుటుంబ సభ్యులు కూడా ఉద్యమాలకు ప్రోత్సహిస్తూ ఉద్యమానికి తోడ్పాటుగా ఉన్న బలబద్ర యాకోబ్ మాదిగకి మందకృష్ణ మాదిగ తరపున ఉద్యమాభి వందనాలని వారన్నారు. మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు బలబద్ర రాంబాబు, మామిడి పురుషోత్తం, బలబద్ర దేవాలయం, బలభద్ర పెద్ద రవి మరియు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బలబద్ర ఆదాము పత్రా నారాయణ, బలబద్ర సునీల్, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ అంత్యక్రియ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.